# గాంధీ అస్పత్రిలో మందకృష్ణకు నాయకుల పరామర్శ



గురువారం గాంధీ అస్పత్రిలో మందకృష్ణను పరామర్శిస్తున్న ప్రొఫెసర్ కోదండరాం

10-12-10 ANJ

అడ్డగుట్ట, డిసెంబర్ 9(ఆన్‌లైన్): ఎస్.సి. వర్గీకరణ బిల్లును పార్లమెంటులో పెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్శిగుట్టకార్యాలయంలోదీక్ష చేస్తున్న మంద కృష్ణను వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆస్పత్రిలో చేర్పించారు. 7వ అంతస్థులో పేయింగ్ గదిలో ఉన్న మందకృష్ణను గురువారం వివిధ పార్టీల నేతలు పరామర్శించారు.

తెలంగాణ రాష్ట్ర సమితి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు, పీఆర్పీ నాయకులు రాంచందర్, తెలంగాణ జేఏసీ కన్వీనర్ కోదండరాంలతో పాటు వివిధ పార్టీల నాయకులు వచ్చారు. మంద కృష్ణ ఆరోగ్య పరిస్థితి బాగోలేదని తెలుసుకున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు సికింద్రాబాద్‌లో పలుచోట్ల ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూవర్గీకరణ బిల్లును పార్లమెంటులో పెట్టాలని, ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మందకృష్ణకు అన్ని పార్టీలు మద్దతు ఉందని నాయకులు చెప్పారు.

**విషమించిన ఆరోగ్యం**

వారంరోజుల పాటు ఆమరణ దీక్ష చేస్తున్న మందకృష్ణ ఆరోగ్య పరిస్థితి విషమించిందని, బీపీ, షుగర్ తగ్గిపోయిందని గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ అశోక్‌కుమార్ విలేకరులకు చెప్పారు. ఆయనకు వైద్యం చేస్తున్నామని చెప్పారు.

**సికింద్రాబాద్‌లో ఎంఆర్‌పీఎస్ ధర్నా**

మందకృష్ణ మాదిగకు మద్దతుగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఎదురుగా ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు రాజెల్లయ్య మాదిగ, ఇటుక రాజుల నేతృత్వంలో పెద్దఎత్తున ఆందోళన చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న గోపాలపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాదేశ్ మురళి, సబ్ ఇన్‌స్పెక్టర్ జానయ్యల ఆధ్వర్యంలో ఎంఆర్‌పీఎస్ నాయకులను అరెస్టుచేసిస్టేషన్‌కు తరలించారు.

## ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం, రాస్తా రోకో

చిక్కడపల్లి డిసెంబర్ 9(ఆన్‌లైన్): మందకృష్ణమాదిగను అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ గురువారం ఆ సమితి నేతలు ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో రాస్తారోకో నిర్వహించి ముఖ్యమంత్రిదిష్టిబొమ్మను దహనం చేశారు. ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, ముషీరాబాద్ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ బి. ఎన్. ఎల్లయ్య మాదిగ నాయకత్వంలో జరిగిన ఈఆందోళన కార్యక్రమంలో తెలంగాణ జిల్లాల కన్వీనర్ బీ యన్ రమేష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఎమ్మార్పీయస్ నాయకులు సురేష్‌కుమార్, శ్యాంరావు, టి. రవీందర్, ప్రసాద్, సురేందర్,ములుగు లక్ష్మి,రాజమ్మ, సత్యమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ వైద్యుల నేతృత్వంలో

Surya → 18-9-10

# తెలంగాణ విమోచన దినోత్సవం

మేజర్‌న్యూస్, సిటీబ్యూరో - సెప్టెంబర్ 17ను డాక్టర్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో తెలంగాణ వైద్యులు తెలంగాణ విమోచన, విలీన, విద్రోహ దినంగా వినూత్నంగా జరుపుకున్నారు. ఉస్మానియా మెడికల్ కాలేజ్‌లో వైద్య విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు, వైద్యులు దాదాపు 500 మంది వరకు భారతదేశ త్రివర్ణ పతాకాన్ని, తెలంగాణ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్ (డాట్స్) కన్వీనర్ డాక్టర్ బి.రాయ్‌నర్సయ్య మాట్లాడుతూ, 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు నిరంకుశ పాలన, అరాచక శక్తుల నుండి, వెట్టిచాకిరి, భూస్వాముల కబంధ హస్తాల నుండి విమోచనం పొందారని, అదే రోజు అప్పటికే స్వాతంత్ర్యం వచ్చిన భారతదేశంలో విలీనమైందని, విలీనమైన తర్వాత తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల ఆశ్రయాలకు విరుద్ధంగా తెలంగాణ మళ్లీ భూస్వాముల కబంధ హస్తాలలో చిక్కకొని విద్రోహానికి గురైందన్నారు. ఈ సందర్భంగా హాజరైన వైద్య సిబ్బంది జాతీయ గీతంతో పాటు తెలంగాణ గీతాన్ని ఆలపించి, తెలంగాణ జెండా సాక్షిగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి పునరంకితమవుతామని శపథం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు, ప్రత్యేక తెలంగాణ ఉద్యమ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమాకాంత్, డాక్టర్ రమేష్, డాక్టర్ రాజు, డాక్టర్ సురేష్‌చంద్ర, డాక్టర్ రుక్మారెడ్డి, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# Striking lawyers hospitalised

18/9/10 – DC

DC CORRESPONDENT
HYDERABAD

**Sept. 17:** The advocates on hunger strike were taken into custody by the police at 2 am and shifted to Gandhi Hospital, where they continued their fast. There were tense moments on Friday morning with police preventing advocates without ID cards from entering the premises. Nearly 50 advocates were arrested.

Following this, advocates from Nampally Criminal Court and City Civil Court moved to High Court to demonstrate but the plan was foiled by the police.

Advocates gathered outside the premises of High Court in large number violating the impositions made by the city police commissioner. Police arrested and shifted them to the Bolaram police station.

Nearly 300 advocates were confined in the City Civil Court by police and were not allowed to come out of the premises.

Few advocates making their way came to the High Court from the Madina route and entered the parking area of the HC. There was an argument between the advocates and the police in the parking premises. Advocates demanded police to show the line from where the restrictions starts and later sat at the place by raising slogans of 'Jai Telangana' and anti police slogans.

Police managed to pacify the situation by asking the advocates to leave the premises at around 4 pm. In a short time nearly 10 students of OU-JAC entered in the parking area of High Court by raising slogans. They tried to enter the court premises when police arrested them.

While they were arrested, a mild lathicharge took place and the police arrested five JAC students. They were taken to Charminar and Saifabad police station after being arrested. There was an argument between the police and mediapersons at the time of arrest.

Police forcefully made the media move out of the premises when the students were arrested. Police behaved rudely and women were manhandled by policemen at the time of arrest. The traffic was prohibited from entering the route of the High Court and diverted from Madina towards Charminar. Due to a traffic jam at Madina junction, people could not move freely and faced problems to cross the Madina junction. Nearly hundreds of vehicles pass through the High Court road which was diverted towards Charminar. Many district buses faced problems while crossing the Madina junction which they were diverted from Madina to Charminar.

Meanwhile, the Chief Justice Nisar Ahmad Kakru on Friday went to the house of Justice Nagarjuna Reddy in Jubilee Hills, and persuaded him to return to the court. The Chief Minister also spoke to him over phone and asked him to withdraw his resignation.

Dr Geeta Reddy, a member of the GoM set up to negotiate with the agitators, categorically told the JAC leaders that government would not consider their demand to replace the advocate general, Mr D.V. Seetharama Murthy.

# T region docs set up separate association

20-9-10

TIMES NEWS NETWORK

**Hyderabad:** Doctors from Telangana region formed Telangana Government Doctors Association (TGDA) on Saturday detaching themselves from the existing AP Government Doctors Association (APGDA).

APGDA's term was completed on June 31 and thereafter elections were not conducted by the association in the Telangana region. Finally, the doctors from Telangana, who have disassociated themselves from APGDA soon after the term, formed a separate association with 1,800 doctors in 10 districts.

## PART WAYS WITH AP DOCS ASSN.

In the afternoon, Telangana doctors went to the APGDA's office at Koti and a scuffle broke out when they demanded a space for the new association when the doctors representing APGDA said that they would look into the issue.

However, the issue was settled amicably with the TGDA conducting its first meeting in the city on Saturday.

# T region docs set up separate association

20-9-10

TIMES NEWS NETWORK

**Hyderabad:** Doctors from Telangana region formed Telangana Government Doctors Association (TGDA) on Saturday detaching themselves from the existing AP Government Doctors Association (APGDA).

APGDA's term was completed on June 31 and thereafter elections were not conducted by the association in the Telangana region. Finally, the doctors from Telangana, who have disassociated themselves from APGDA soon after the term, formed a separate association with 1,800 doctors in 10 districts.

**PART WAYS WITH AP DOCS ASSN.**

In the afternoon, Telangana doctors went to the APGDA's office at Koti and a scuffle broke out when they demanded a space for the new association when the doctors representing APGDA said that they would look into the issue.

However, the issue was settled amicably with the TGDA conducting its first meeting in the city on Saturday.

30-5-10 ANJ

# క్షతగాత్రులకు నేతల పరామర్శ



మహబూబాబాద్ కాల్పుల ఘటనలో గాయపడిన వారిని పరామర్శిస్తున్న కేసీఆర్, నాగం

హైదరాబాద్ (ఆన్‌లైన్-సిటీబ్యూరో): మహబూబాబాద్ రైల్వేస్టేషన్ కాల్పుల సంఘటనలో తీవ్రంగా గాయపడ్డ ఇద్దరిని నిమ్స్‌కు తరలించారు. వీరికి నిమ్స్ వైద్య బృందం అత్యవసర విభాగంలో చికిత్స చేస్తోంది. వారి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఖమ్మం జిల్లా బయ్యారానికి చెందిన భూమా ముదాకర్ (25), వరంగల్ జిల్లా లక్ష్మీపురానికి చెందిన పాల్‌రాజ్ బుల్లెట్లు తగిలి తీవ్రంగా గాయపడ్డారు. శనివారం వారిని టీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఇతర నేతలు, మంత్రి దానం, మాజీ మంత్రి నాగం, తెలంగాణ జేఏసీ చైర్మన్ కోదండరాం, ఉద్యోగ సంఘాల నాయకులు, జర్నలిస్టు నేతలు పరామర్శించారు.

**జగన్‌వి క్షుద్ర రాజకీయాలు: నాయిని**

జగన్ క్షుద్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని టీఆర్ఎస్ నాయకుడు నాయిని నరసింహారెడ్డి ఆరోపించారు. రోశయ్య ప్రభుత్వాన్ని కూల్చేయడానికే ఇలాంటి యాత్రలు చేపడుతున్నారన్నారు. జగన్ దొంగ, దోపిడీదారు అని.. తెలంగాణలో కల్లోలం సృష్టించడానికే యాత్ర చేపట్టారని ఆ పార్టీ మరో నేత కళ్లెం యాదగిరిరెడ్డి ఆరోపించారు. కొండా సురేఖ ఆత్మహత్యయత్నం ఓ నాటకమన్నారు.

**ఇంత జబర్దస్తీ ఎందుకు: నాగం**

జగన్‌కు ఇంత జబర్దస్తీ ఎందుకని టీడీపీ నాయకుడు నాగం ప్రశ్నించారు. జగన్‌పై హత్యానేరం కింద కేసు నమోదు చేయాలని.. సురేఖ, మురళీలతో పాటు ఆయననూ అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

**జగన్ మనుషుల పనే: కోదండరాం**

మహబూబాబాద్‌లో జగన్ మనుషులే విధ్వంసానికి పాల్పడ్డారని తెలంగాణ జేఏసీ చైర్మన్ కోదండరాం ఆరోపించారు. పోలీసుల జోక్యం, సీమాంధ్ర నేతల వల్లే తెలంగాణలో పరిస్థితులు చేతులు దాటేలా మారాయన్నారు. ఇప్పటికైనా సీమాంధ్ర నాయకులు కవ్వింపు చర్యలు మానుకోవాలని, తెలంగాణలో పర్యటిస్తే అడ్డుకుంటామన్నారు.


**పంతాల వల్లే ఈ పరిస్థితి: నాగేందర్**

మహబూబాబాద్‌లో జరిగిన కాల్పుల్లో గాయపడి నిమ్స్‌లో చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వం తరపున వైద్యసేవలు అందిస్తామని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దానం నాగేందర్ అన్నారు. సీఎం రోశయ్య ఆదేశించడంతోనే తాను నిమ్స్‌కు వచ్చానన్నారు. జగన్‌ది వ్యక్తిగత పర్యటనే తప్ప, అధికారిక పర్యటన కాదన్నారు. ఇరు వర్గాల వారు పంతాలు, పట్టుదలలకు పోవడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. నిమ్స్‌లో చేరినవారి పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నామని చెప్పారు.

ఈఎన్‌టీ స్థలం
క్రమబద్ధీకరణ జీవోలు
రద్దు చేయకపోతే

# 3 నుంచి సమ్మె

• తెలంగాణ వైద్యుల సంఘం హెచ్చరిక • ఆస్పత్రి వద్ద ఆందోళన



ఈఎన్‌టీ ఆసుపత్రి స్థలాన్ని కబ్జా చేశారని గేటు ముందు ధర్నా చేస్తున్న డాక్టర్లు, సీపీఎం నాయకులు, ఆసుపత్రి సిబ్బంది; పక్కన చికిత్సకోసం వచ్చి రోడ్డుమీద కూర్చున్న రోగులు



హైదరాబాద్, సెప్టెంబరు 29 (ఆన్‌లైన్, సిటీబ్యూరో): చెవి, ముక్కు, గొంతు (ఈఎన్‌టీ) ఆస్పత్రి స్థలాన్ని క్రమబద్ధీకరిస్తూ జారీ చేసిన జీవోలన్నీ రద్దు చేయకపోతే అక్టోబర్ 3వ తేదీ నుంచి తెలంగాణలోని ఆస్పత్రుల్లో సమ్మెకు దిగుతామని తెలంగాణ వైద్యుల సంఘం హెచ్చరించింది. కోఠిలోని ఈఎన్‌టీ ఆస్పత్రి 3,831 గజాల స్థలాన్ని ముగ్గురు వ్యక్తుల పేరిట క్రమబద్ధీకరిస్తూ 2009 మేలో జారీ చేసిన ఉత్తర్వులను బేషరతుగా రద్దుచేయాలని ఆ సంఘం ప్రతినిధులు సురేష్, ప్రవీణ్‌లు డిమాండ్ చేశారు. బుధవారం ఆస్పత్రి వద్ద వైద్యులు నిరసన వ్యక్తం చేశారు. వైద్యుల ఆందోళనకు రోగులు కూడా మద్దతు తెలిపారు. రెవెన్యూ రికార్డుల్లో స్థలం ఈఎన్‌టీ ఆస్పత్రిదేనని ఉన్నప్పటికీ ఆస్పత్రి ఆధీనంలో ఉన్న స్థలాన్ని క్రమబద్ధీకరించారని ఆక్షేపించారు. కలెక్టర్ గుల్జార్ నివేదిక ఆధారంగా జీవోలను రద్దు చేయాలని కోరారు. సీసీఎల్‌ఏ సైతం తప్పుడు నివేదికను ప్రభుత్వానికి సమర్పించి, పక్కదారి పట్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆక్షేపించారు. ఈ సందర్భంగా వైద్యులంతా మాజీ కలెక్టర్ నవీన్‌మిట్టల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారసత్వ కట్టడాలకు చెందిన స్థలాలను క్రమబద్ధీకరించరాదని జీవోనెం.166 చెబుతోందని, దాంతో పాటు అసైన్డ్ భూములను క్రమబద్ధీకరించే అధికారం ప్రభుత్వానికి లేనప్పటికీ ఆస్పత్రి స్థలాన్ని ఎలా రెగ్యులరైజేషన్ చేస్తారని ప్రశ్నించారు.

### ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత

ఆస్పత్రి స్థలానికి కొత్తగా గేటు పెట్టి, దానిపై పేర్లు కూడా రాసుకోవడాన్ని వైద్యులు తీవ్రంగా పరిగణించారు. ఆస్పత్రి స్థలాన్ని క్రమబద్ధీకరించే అధికారం రెవెన్యూశాఖకు ఎవరిచ్చారని వారు ప్రశ్నించారు. పరాధీనం చేసిన వారే పరిరక్షించాలని స్పష్టం చేశారు. ఆందోళనకారులకు సీపీఎం నగర కార్యదర్శివర్గసభ్యుడు ఎం.శ్రీనివాస్ మద్దతు పలికారు. ఈఎన్‌టీ స్థలాన్ని పరాధీనం కాకుండా అడ్డుకుంటామన్నారు. రెగ్యులరైజేషన్‌లో అన్ని నియమాలను తుంగలో తొక్కారని మండిపడ్డారు.

చంద్రశేఖర్ పరిస్థితి విషమిస్తే

Andhra - Jyothi → 8-3-10

# తీవ్ర పరిణామాలు: కేసీఆర్



**హైదరాబాద్:** టీడీపీ కార్యకర్తల దాడిలో గాయపడి కోమాలో ఉన్న న్యాయవాది చంద్రశేఖర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితి విషమిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని టీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్‌రావు హెచ్చరించారు. నిమ్స్‌లోని ఐసీసీయూఐలో చికిత్స పొందుతున్న చంద్రశేఖర్‌రెడ్డిని ఆదివారం రాత్రి ఆయన పరామర్శించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడారు.